



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శుక్రవారం 18 ఏప్రిల్ 2025 7 పేజీలు

## అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు జాబితా సిద్ధం చేస్తాం

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

అర్హత కలిగిన నిరుపేద కుటుంబాల వారిని ఇందిరమ్మ ఇండ్ల జాబితా కు ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం పాల్వంచ, మాచారెడ్డి మండల కేంద్రాలలో ఆయా మండలాల పంచాయతీ కార్యదర్శులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు నిరుపేద వర్గాల కుటుంబాల వారిని ఎంపిక చేసే విధంగా ఆయా ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియజేయాలని అన్నారు. అర్హుల జాబితాలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని తెలిపారు. గ్రామ పంచాయతీ వారీగా సర్వే నిర్వహించాలని అన్నారు. అనంతరం మాచారెడ్డి లో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ (మిగతా 2లో)



## నడ్డి విరుస్తున్న వడ్డే వ్యాపారం

### - చెల్లించలేక ప్రాణాలు తీసుకుంటున్న వైనం




**సూర్య వేల్పూర్**

రోజురోజుకు వడ్డీ వ్యాపారులు ఆగడాలు శృతిమించుచున్నాయి జీరో ఫైనాన్స్ పేరిట కొనసాగుతున్న ఈ వ్యాపారాన్ని అడ్డుకట్ట వేసే నాథుడు కరువయ్యాడు. విచ్చలవిడిగా లైసెన్స్ లేకుండా ఫైనాన్స్‌లు రోజు వారి వసూలుతో పాటు 8 రూపాయల వడ్డీని ముక్కు పిండి వసూలు చేయడం చేయడం జరుగుతుంది. వేల్పూర్ మండల ంలోని దాదాపుగా 50 ఫైనాన్స్ లు కొనసాగుతూ ఉండటం విడ్డూరంగా ఉంది. గతంలో దీనిపై ఉక్కు పాదం మోపిన పోలీస్ శాఖ మరల దీనిపై పోసేత్తకపోవడంతో వడ్డీకి తీసుకున్నవారు బేజారు అవుతున్నారు. వడ్డీ వ్యాపారులు భూమి తనకా పెట్టుకుని ఖాళీ చెక్కులను తీసుకొని ఫైనాన్స్ ఇవ్వడం సాంప్రదాయంగా మారింది. భూమి రిజిస్ట్రేషన్లు చేసుకొని ఐదు రూపాయల వడ్డీ నుండి 8 రూపాయల వరకు (మిగతా 2లో)

## భూ భారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

### - జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి

**సూర్య మోర్తాడ్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'భూ భారతి' నూతన 'ఆర్ఓఆర్' చట్టం వల్ల భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తోందని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడించారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ఆర్ ఎన్ బి ఫంక్షన్ హాల్లో గురువారం 'భూ భారతి' నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రైతులకు 'భూ భారతి' చట్టం, దాని అమలు పరిచే విధానం, అందులోని అంశాలను 'పవర్ పాయింట్ ప్రజెంటేషన్ 'ద్వారా అవగాహన కల్పించారు. భూ భారతి చట్టం వల్ల ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా రైతుకు సంబంధించిన భూములపై వారికి పూర్తి హక్కులు కల్పించేలా ప్రభుత్వం అనేక కొత్త అంశాలను ఈ చట్టంలో పొందుపరిచినట్లు స్పష్టం చేశారు. రైతులు కొంతకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకుని, శాశ్వత పరిష్కారం కోసం 'ఆర్ఓఆర్' చట్టాన్ని తీసుకురావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలుకోసమే ఈ నూతన 'ఆర్ఓఆర్ 'చట్టం (మిగతా 2లో)



## ఆత్మీయతను మూటగట్టుకుని వెళుతున్న..

- న్యాయవాదుల సహకారం వెలలేనిది.
- పౌరసమాజ తోడ్పాటు మరువలేనిది.
- కార్యనిర్వాహక వ్యవస్థలు వెన్నంటి నడిచాయి
- వీడ్కోలు సమావేశంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

మూడున్నరేళ్ళ పదవి కాలంలో న్యాయాన్ని న్యాయార్థులకు అందించడంలో న్యాయవాదుల సహకారం వెలకట్టలేనిదని బదిలీపై వెళుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవా అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మామిల్ల సాయరెడ్డి, ప్రధాన కార్యదర్శి (మిగతా 2లో)

## వడ్డి వ్యాపారులపై పోలీసుల మెరుపు దాడులు

**సూర్య - మోపాల్,**

సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో పోలీసులు వడ్డి వ్యాపారులపై మెరుపు దాడులు చేస్తున్నారు. తెల్ల వారుజాము నుంచి సోదాలు నిర్వహిస్తున్నారు.నిజామాబాద్, అర్మూర్, బోధన్, డివిజన్ పరిధిలో పలు చోట్ల ఈ తనిఖీలు జరుగుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా ఏక కాలములో పలువురు వ్యాపారుల ఇండ్లపై దాడులు చేపట్టారు. సామాన్యులు, చిరు వ్యాపారులు, అవసరాలను ఆసరాగా చేసుకొని అధిక మొత్తంలో వడ్డి వసూల్ చేస్తున్న వ్యాపారుల ఇండల్లో పోలీసులు సోదాలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లాలో ప్రధానంగా అర్మూర్ పట్టణంలో(మిగతా 2లో)



# నడ్డి విరుస్తున్న వడ్డీ వ్యాపారం

(మొదటి పేజీ తరువాయి)

వడ్డీ వసూలు చేస్తూ అక్రమ వ్యాపారం చేయ డంతో ఫైనాన్స్ తీసుకున్నవారు చేసేదేమి లేక రిజిస్ట్రేషన్ చేసిన భూములు వడ్డీ వ్యాపారులే దక్కించుకుంటున్నారు. అంక్సాపూర్ పడగల్ వేల్పూర్ తదితర గ్రామాలలో వడ్డీ వ్యాపారులు తమ ఆధిపత్యాన్ని చెలాయిస్తూ ముక్కు పిండి వసూలు చేస్తూ కట్టని యెడల భూములను స్వాధీనం చేసుకుంటున్నారు. ఈ విషయంపై బాధితులు ఎవరికి చెప్పుకోక లేక బయట తమ పరువు పోతుందని ఆవేదన గురవుతున్నారు. ముఖ్యంగా వడ్డీ వ్యాపారస్తులు చెక్కులను చేతిలో పట్టుకొని కేసు వేస్తామని పదిమందిని తీసుక ువచ్చి ఇంటి వద్ద నానా హంగామా సృష్టిస్తూ పరువును బజారుకీడిస్తామని బెదిరిస్తున్నట్లుగా బాధితులు మొరపెట్టుకుం టున్నారు. ఈ విషయంపై కొంతమంది ఫిర్యాదు చేసినప్పటికీ ఫైనాన్స్ వారు రాజకీయ అండదండలు ఉండడంతో మళ్ళీ బయటకు వచ్చి తమ అంతు చూస్తామని బెదిరిస్తున్నారు. నిజాంబాద్ వ్యాపారి అంక్సాపూర్ పోచంపల్లి పడగల్ తదితర గ్రామాలలో వడ్డీలకు ఇచ్చి తమ అనుచరులతో వచ్చి భూమిని స్వాధీనం చేసుకుంటామని దాడికి దిగారు. ఈ విషయంపై పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వడంతో వారు తోక ముడుచుకొని వెళ్లిపోయారు. గతంలో ఉన్న సిపి వడ్డీ వ్యాపారం పై ఉక్కు పాదం మోపి మళ్లీ సంధిగ్ధం లోకి వెళ్లడంతో మళ్లీ విచ్చలవిడిగా మారింది. ఈరోజు ఆర్మూర్ నుండి వేల్పూర్ పడగల్ తదితర గ్రామాల్లో దాడులు నిర్వహించిన పోలీసులు లక్షల్లోనే ఉన్న ప్రామిసరీ నోటీలను చెక్కులను స్వాధీనం చేసుకున్నట్లుగా తెలిసింది. ముఖ్యంగా నిజాంబాద్ కి చెందిన ఇద్దరు వ్యాపారులు పోచంపల్లి గ్రామంలో ఇద్దరు వ్యక్తులకు వడ్డీలకు ఇచ్చి డబ్బులు వసూలు చేసుకున్నప్పటికీ వారు తనక పెట్టిన భూములను తిరిగి ఇవ్వకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఈ వ్యవహారం అంతా బయటపడుతుందని ఉద్దేశంతో తమ అనుచరులను తీసుకువచ్చి బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు కొత్తగా వచ్చిన సీపీ నిక్కచ్చిగా వ్యవహరించి వడ్డీ వ్యాపారులపై ఉక్కు పాదం మోపి వడ్డీకి తీసుకున్న వ్యక్తులను కాపాడే బాధ్యత తనకు ఉందని నిరూపించుకునే అవకాశం వచ్చింది. మొన్న నెలలోనే రెండు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడడానికి వెళ్లడంతో గ్రామస్తులు తీసుకువచ్చి వారికి సరిది చెప్పడంతో కొంతమేర ఉపశమనం లభించింది. కానీ ఎప్పటికైనా వడ్డీ వ్యాపారుల నుండి మాకు చావు తప్పదని కుటుంబాల రోదిస్తున్నాయి. ఇకనైనా వడ్డీ వ్యాపారులపై పోలీస్ శాఖ దాడుల నిర్వహించి వారి వారి భూములను బాధితులకు అప్పచెప్పే బాధ్యత తీసుకోవాల్సిందిగా కుటుంబాల మొరపెట్టుకుంటున్నాయి. ఈ విషయంపై పోలీస్ శాఖ ఏ విధంగా స్పందిస్తుందో వేసి చూడాల్సిన సమయం ఆసన్నమైంది.

# భూ భారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు

(మొదటి పేజీ తరువాయి)

ఉపయోగపడుతుందని చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోసం వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలన్నారు. భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. 'పైలెట్ ప్రాజెక్టు' కింద రాష్ట్రవ్యాప్తంగా నాలుగు జిల్లాలలో దీనిని ఈ నెల ఆఖరి వరకు ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు ప్రభుత్వం దృష్టికి ఇతరత్రా ఏవైనా అంశాలు సమస్యలు వస్తే చట్టంలో చేర్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మే నెల మొదటి వారం నుండి రాష్ట్రవ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో 'భూ భారతి' చట్టాన్ని అమలు చేస్తారని తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లా వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో 'భూ భారతి' నూతన 'ఆర్ఓఆర్ ' చట్టం పై అవగాహన సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అంతేకాకుండా స్వయంగా రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి నేరుగా భూ సమస్యలపై రైతుల వద్ద నుండి దరఖాస్తులను తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి నిర్ణీత కాలవ్యవధిలో సమస్యలు పరిష్కరించబడతాయని అన్నారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన నాటి నుండి సంవత్సర కాలంలోపు భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రెండంచెల వ్యవస్థ, భద్రత, ఉంటుందని పేర్కొన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన 'భూదార్' కార్డులను కేటాయిస్తారని రైతులకు తెలిపారు. ఈ కార్డు ద్వారా తలెత్తుతున్న భూ సమస్యల గురించి తెలుసుకొని, సులభంగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందన్నారు. రెవెన్యూ కార్యాలయంలో వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర భూములు, వివిధ రకాల భూముల వివరాలు నమోదాయి ఉంటాయన్నారు. ఇప్పటివరకు ఉన్న 'ధరణి పోర్టల్ 'లో భూ రికార్డుల నిర్వహణ లేదని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'భూ భారతి' రికార్డుల్లో రికార్డుల నిర్వహణ ఉంటుందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు 'ఆధార్ కార్డు' తరహాలోనే 'భూధార్' కార్డును ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో ఏదైనా భూమి సమస్య పరిష్కారం కాకుంటే అపీల్ చేయడానికి వ్యవస్థ లేదని, అందుకే సివిల్ కోర్టుల ను ఆశ్రయించాల్సి వచ్చేదన్నారు. ఇప్పుడు అలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్డిఓ, కలెక్టర్, సీసీఎల్ఏ, స్థాయిలలో అపీల్ చేసుకోవడానికి వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి అంశం 'భూ భారతి' పోర్టల్ లో పొందుపరచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వారి భూముల వివరాలు స్వయంగా పరిశీలించుకునే అవకాశం ఉందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న 'భూ భారతి' చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ సదస్సులో రైతులకు అవగాహన కల్పించారు. భూ సమస్యలలో లోటుపాట్లు, సవరణ, వంటి సమస్యలు వచ్చినప్పుడు రైతులు మధ్యవర్తులను గాని దళారులను గాని ఆశ్రయించకూడదన్నారు. అనవసరంగా డబ్బులు ఖర్చు పెట్టకోకూడదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 'అసైన్మెంట్' భూములకు సంబంధించిన సమస్యలపై మార్గదర్శకాలను ప్రభుత్వం తొందరగానే జారీ కానుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'భూ భారతి' చట్టంలోకి కీలక అంశాలైన భూ రికార్డుల్లో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యూటేషన్, సాదా బైనామా, క్రమబద్దీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, అప్పీలు వ్యవస్థ, రివిజన్ అధికారులు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు, పొందడం ఎలా అనే అంశంపై రైతులకు పూర్తిస్థాయిలో కలెక్టర్ వివరించారు. ఈ అవగాహన సదస్సులో కొందరు రైతులు వారికున్న సందేహాలను కలెక్టర్ దృష్టికి తేగ సందేహాల పట్ల కలెక్టర్ నివృత్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న 'భూ భారతి' చట్టం లో ఎలాంటి అంశాలను పొందుపరిస్తే బాగుంటుందని విషయమై సలహాలు, సూచనలు, చేయవచ్చునని సూచించారు. ఈ సదస్సులో ఆర్మూర్ ఆర్డీవో రాజా గౌడ్, స్థానిక మండల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారుల పై పోలీసుల మెరుపు దాడులు

(మొదటి పేజీ తరువాయి)

చిరు వ్యాపారుల రక్తం పీల్చుతున్నారనే చెప్పాలి. ఇక్కడ వడ్డీ వ్యాపారుల దోపిడీ అధికంగా ఉంటుంది. పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఓ స్టార్ హోటల్ నిర్వాహకుడు, మాజీ ప్రజా ప్రతినిధి, సౌకరి, డాక్టర్, మార్వాడి, వ్యాపారులు పెద్ద మొత్తంలో వడ్డీ దందా నిర్వహిస్తున్నారు. వీరి వ్యాపారమే వడ్డీకి ఇవ్వడం. ఇదొక ప్రధాన బిజినెస్, ఖరీదైన ఖాళీ స్థలాలు, భూములు రిజిస్ట్రేషన్ చేసుకొని కోట్ల రూపాయల్లో వడ్డీ దందా సాగి స్తున్నారు. నిజామాబాద్ బై పాస్ రోడ్డులో ఓ వెంచర్ కోసం రూ. 20 కోట్లు అప్పుగా ఇచ్చితీరా వెంచర్ కజేసిన ఉదాంత ం పోలీసుల దృష్టి లో ఉంది ఇటీవల కామారెడ్డి జిల్లాలో వ్యాపారుల కార్యా లయాలు, ఇండ్ల లోసోదాలు చేసి పలువురిపై కేసులు నమోదు చేసిన విష యం తెలిసిందే, తాజాగా నిజామాబాద్ జిల్లాలో వడ్డీ వ్యాపారుల ఆగడా లపై సీపీ సాయి చైతన్య దృష్టి సరించడంతో జిల్లాలో చర్చనీయంశమైంది. ఏది ఏమైన అధికవడ్డీ వ్యాపారం చేస్తున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెడు తున్నాయి.

## అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు జాబితా సిద్ధం చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలించారు. ఈ సమావేశాలలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, మండల ప్రత్యేక అధికారి సురేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా కల్వర్టు పై గుంతలు

సూర్య రెంజల్



మండల కేంద్రంలోని మురికి కాలువలపై ఉన్నటువంటి కల్వర్టు గుంతలు(రంధ్రాలు) పడి ఉండడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. మురికి కాల్వలను శుభ్రం చేసేందుకు పంచాయతీ అధికారులు కల్వర్టు పై గుంతలను ఏర్పాటు చేసిన మురికిని శుభ్రం చేసినప్పటికీ, గుంతలను మాత్రం పూడ్చ కుండానే మర్చిపోయారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం వెనుక మరియు బిసి కాలనీకి వెళ్లే దారిలో కల్వర్టు ఉన్నాయి. సుమారు రెండు చోట్ల గుంతలు ఉండడంతో వచ్చి పోయే ప్రయాణికులు మరియు చిన్నారులు కూడా వాటిలో పడి గాయాల పాలు అవుతున్నారని కాలనీవాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వాటిని పూడ్చివేసి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## రాజకీయ కక్షతోనే ఈడీ కేసులు

సూర్య- బాన్సువాడ



రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కేంద్రం తప్పుడు ఈడీ కేసులు నమోదు చేస్తున్నట్లు రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు ఆరోపించారు. గురువారం పట్టణంలోని అంబే ద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమం చేప ట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేషనల్ హెరాల్డ్ విషయంలో తప్పుడు కేసులు నమోదుచేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండి పడ్డారు. దేశవ్యాప ్తంగా కాంగ్రెస్కు పెరుగుతున్నఆదరణ చూసి కేంద్ర ప్రభుత్వ ం ఎద్దలు ఓర్చుకోలేకపోతున్నారన్నారు. కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు బనా యిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్ర మాలు చేపడతామని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో నాయకులు నార్ల సురేష్, ఎజాజ్, కాలేక్, గోపాల్ రెడ్డి, గురు వినయ్, గంగుల గంగారం, నార్ల నందకిషోర్, కిరణ్, వాహబ్, నారాయణరెడ్డి, నర్సింలు, అజీం తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతను మూటగట్టుకుని వెళుతున్న....

(మొదటి పేజీ తరువాయి)

మానిక్ రాజు ల ఆధ్వర్యంలో జిల్లాకోర్టు ప్రాంగణంలోని సమావేశపు హాల్ లో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడారు. న్యాయ వాదులు, న్యాయమూర్తుల ఉమ్మడి లక్ష్యం కక్షిదారులకు కాలాను గుణంగా న్యాయసేవలు త్వరితగతిన అందించడమేనని ఆమె పేర్కొన్నారు. న్యాయసేవల లక్ష్య సాధనలో అన్ని అడుగులు అటువైపే పడ్డాయని ఆమె వివరించారు. సివిల్, క్రిమినల్ కేసులను పరిష్కరించేంత వరకు న్యాయ మూర్తులుగా, న్యాయవాదులుగా సమిష్టిగా శ్రమించామని జడ్జి సునీత అన్నారు. సమిష్టి కార్యసాధనలో జిల్లా న్యాయవ్యవస్థ సఫలీకృతం అయిం దని,అయిన ఇంకెంతో చేయాల్సింది ఉన్నదని ఆమె అన్నారు. జిల్లా న్యాయసేవ అధికార సంస్థ దైనందిన విధులలో జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటు మరువలేనిదని తెలిపారు.వేలాదిమంది మహిళలకు,బాలికలకు ఆత్మరక్షణ కోసం ఇప్పించిన తైక్వాండో శిక్షణ లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు లో చోటు దక్కించుకోవడం నిజామాబాద్ మహిళలోకపు చైతన్యశీలికి దక్కిన అరుదైన గౌరవం అని ఆమె అభివర్ణించారు. న్యాయసేవ సంస్థ కార్యక్రమాల విజయవంతంలో నిజామాబాద్ పౌరసమాజం సంపూర్ణంగా సహకరించి,ముందుండి నడిపించాయని ఆమె తెలిపారు.సమాజంలోని ప్రజా సమూహాలు అన్ని కలిసి ప్రజా న్యాయపీఠాలు (లోక్ అదాలత్ లు)విజయవంతం కావడానికి చేసిన తోడ్పాటు తోడు,నీడల నిలిచాయని జడ్జి సునీత అన్నారు. న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, పౌరసమాజపు కృషి వలన చట్టాల విస్తృత ప్రయోజనాలు ప్రజల దరికి చేరువ చేయగలిగామని ఆమె గుర్తు చేశారు. పెద్దపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బదిలీపై వెళుతున్న తాను అందరి ఆత్మీయతను మూట గట్టుకుని వెళుతున్నాని ఆమె తెలిపారు. బార్ అధ్య క్షుడు మామిల్ల సాయరెడ్డి మాట్లాడుతూ బార్ అండ్ బెంచ్ సమన్వయంతో మెరుగైన న్యాయ ఫలితాలు కక్షిదారులకు అందించడంలో ముందుబాగాన నిలిచామని అన్నారు.బార్ కు బెంచ్ కు మధ్య శ్రీరామవారధిగా నిలుస్తామని బార్ ప్రధాన కార్యదర్శి మానిక్ రాజు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి ప్రసంగిస్తూ మహిళలోకానికి, సామాజిక మార్పుకోసం మూడున్నరేళ్ళ పదవి కాలంలో జిలాజడ్జిగా ,న్యాయ సేవ సంస్థ చైర్ పర్సన్ గా పదవులకు వన్నె తెచ్చారని తెలిపారు. అనం తరం మెమెంటో, శాలువతో బదిలీపై వెళుతున్న జిల్లాజడ్జి సునీతకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో బార్ ఉపాధ్యక్షులు దిలీప్, సురేష్,సంయుక్త కార్యదర్శి రూప్సీరాణి, కోశాధికారి నారాయణ దాసు, లైబ్రరీ కార్యదర్శి శ్రీమాన్, న్యాయవాదులు రమాదేవి,ప్రభుత్వ న్యాయవాది అమిదాల సుదర్శన్,ఆకుల రమేశ్, కృపాకర్ రెడ్డి, జగదీశ్వర్ రావు,కిరణ్ కుమార్ గౌడ్,మాజీ పిపి మధుసూదన్ రావు,టక్కర్ హన్మంత్ రెడ్డి, అజార్ కిషన్ రావు,వి.భాస్కర్, పరుచూరి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకులపై దాడిని ఖండించిన నాయకులు

**సూర్య వేల్పూర్**

భీంగల్ మండల కేంద్రంలోని కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ విషయంలో మొన్న జరిగిన తోపులాటలో టిఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ కార్యక ర్తలు పోలీసులకు ఉసిగొల్పి దాడి చేయించడం సిగ్గుచేటు అని వేల్పూర్ మండల టిఆర్ఎస్ నాయకులు మండి పడ్డారు. ఈ మేరకు గురువారం వేల్పూర్ మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లా డుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మరియు కార్యకర్తలు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని మీరు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడగడం తప్పుగా భావించడం ఎంత వరకు నిజమనేది కాంగ్రెస్ నాయకుల విజ్ఞత కె వదిలేస్తున్నామన్నారు. బాల్కొండ కాంగ్రెస్



నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి ఏం పదవి ఉందని స్టేజిపై కూర్చోవడానికి ప్రయత్నించడం అలాగే పోలీసులకు ఉసిగొల్పడం ఏంటని మండి పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇస్తామని కాంగ్రెస్ పార్టీ చెప్పిందని ఇప్పుడు మాట మార్చ డం సబబు కాదని ప్రశ్నించిన టిఆర్ఎస్ నాయ కుల పై దాడి చేయడం చేతకానితనమని అన్నా రు. జరిగిన తోపులాటలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు వందల సంఖ్యలో ఉన్నప్పటికీని సంయమనం పాటించినప్పటికిని పదుల సంఖ్యలో ఉన్న కాంగ్రెస్ నాయకులను ఒక్క మాట కూడా అనలేదని అన్నారు. పోలీసులు కూడా చట్టబద్దంగా ప్రజాస్వామ్యబద్దం గా నడుచుకోకుండా కాంగ్రెస్ పార్టీకి తొత్తులుగా వ్యవహ రిస్తుందని మండి పడ్డారు. మా బిఆర్ ఎస్ నాయకులపై తాటి చార్జ్ చేసిన పోలీసుల పై చట్ట పరంగా విచారణ చేసి వారిపై చర్యలు తీసుకోవాలని ఏసీపీ కి ఫిర్యాదు చేశా మన్నారు. అలాగే టిఆర్ఎస్ నా యకుల పై దాడి ఉసిగొలిపిన కాంగ్రెస్ నాయ కుడు పై కూడా చట్టపరమైన చర్యలు తీసుకో వాలని డిమా ండ్ చేస్తున్నట్లు ప్రకటిం చారు. ఈ విలేకరుల టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జైడి నాగధర్ రెడ్డి, రేగుల రాములు, నల్ల రమేష్, ఈశ్వర్, జాన్కంపేట శ్రీనివాస్, ఆమోస్, ప్రతా పరెడ్డి, సత్యం, మహేష్, సుంకరి రాము, మోహన్, మోహన్ దాస్, తదితరులు పాల్గొన్నారు.

## జొన్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### -ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు

**సూర్య - పిట్లం**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము రైతుల సంక్షేమం కొరకు చిత్తశు ద్ధితో పనిచేస్తుందని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. జుక్కల్ నియోజకవర్గం లో రైతులు జొన్న పంటను ఎక్కువగా సాగు చేస్తారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి జొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు ఆదేశా లు జారీ చేశామన్నారు.. గురువారం జుక్కల్ నియోజకవర్గంలో పిట్లం మండలం కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోల కేంద్రాలలోనే వరి ధాన్యము జొన్నలు, కందులు పెసలు,పత్తి విక్రయించాలన్నారు. రైతులకు చేయూతనివ్వడానికి ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలతో ముందుకు వచ్చిందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్, సొసైటీ చైర్మన్ శపథం రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,కాంగ్రెస్ నాయకులు హనుమాన్లు, రామ్ రెడ్డి, మోయిన్, శ్రీరాములు, డైరెక్టర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాథమిక పాఠశాలలో వీడ్కోలు సమావేశం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని ఆర్గొండ ప్రాథమిక పాఠశాల లో గురువారం ఐదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి పూర్ణచంద్రరావు పాల్గొని అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో గొప్ప చదువులు చదివి జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకో వాలని సూచించడం జరిగింది, అలాగే ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉన్నత ప్రమాణాలతో ముందు కు సాగాలని సూచించడం అయినది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నవీన్. రజిత స్వామి. విద్యార్థిని విద్యార్థులు. పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై చర్యలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని గుండారం, నడిమి తండా, ఎల్లపూర్ తండాలలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు వాగులోకి వెళ్లే దారులను ట్రెంచ్ కటింగ్ ద్వారా మూసివేశారు. ఈ చర్యలు తహసీల్దార్ సతీష్ రెడ్డి. ఎస్ఐ పుష్ప రాజ్, , ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బాబా. తహసీల్దార్ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సాదా బైనామాలపై కీలక అప్ డేట్

**సూర్య- మోపాల్**



సాదా బైనామాల కోసం దరఖాస్తు చేసి ఎళ్లుగా ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. బిఆర్ఎస్ హయంలో సాదా బైనమాలను క్రమబద్ధికరి స్తామని దరఖాస్తులు స్వీకరించారు. తర్వాతవాటి గురించి ఎవరు పట్టించుకోలేదు. తాజాగా భూ భారతి పోర్టల్ తీసుకొచ్చిన ప్రభుత్వం సాదా బైనమాలకు సైతం మోక్షం కల్పించాలని నిర్ణయించింది. గతంలో సాదా బైనమాల కోసం వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని ప్రభుత్వం నిర్ణయిం చింది. బిఆర్ఎస్ హయంలో12.10.2020నుంచి 10.11.20 20.మధ్య సాదా బైనమాల కొరకు దరఖాస్తులుస్వీకరించారు. అయితే 2014 జూన్ 2కంటే ముందు కొనుగోలు చేసి, రిజిస్టర్ కాని డాక్యుమెంట్, 12 ఏండ్లు గా భూమిని అనుభవిస్తున్న వారు రెగ్యులరైజేషన్ అర్హులని ప్రభుత్వం తాజాగా మార్గదర్శకాలు విడుదల చేసింది. గతంలో దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు మేరకు ఆర్డివో నోటీసులు జారీ చేసి దరఖా స్తుదారులు భూమి విక్రాయించిన వారి నుంచి అఫిడవిట్ స్వీకరిస్తారు.అనంతరం పొరుగు రైతులు, గ్రామ పెద్దల సాక్షాలను పరిగణలోకి తీసుకోని అన్ని సక్రమంగా ఉంటే 90రోజుల్లో రెగ్యులరైజేషన్ సర్టిఫికెట్ ఇస్తారు. స్టాంపు డ్యూటీ, రూ. 100 పెనాల్టీ, రిజిస్ట్రేషన్ ఫీజు దరఖాస్తు దారుల నుంచి వసూల్ చేస్తారు. అయితే ఈ పక్రియ ఎప్పటి నుంచి ప్రారంభిస్తారనే విషయం పై మాత్రం ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. ప్రభుత్వం తొందరగా చేయాలనీ గత కొన్ని సంవత్సరాల నుండి ఎదురు సూస్తున్న ప్రజలు కోరుతున్నారు.

## అనాథలకు దుస్తుల పంపిణీ

**సూర్య- బాన్సువాడ/పిట్లం**

పెళ్లిరోజును పురస్కరించుకుని అమ్మ నాన్న లేని విద్యార్థులకు నూతన వస్త్రాలను అందించి మహోన్నత వ్యక్తిత్వాన్ని చాటుకున్నాడు ఓ వ్యక్తి. పిట్లం మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిల్లర్గి లో పనిచే స్తున్న హెమ్ సింగ్ తన 25 వ పెళ్లి రోజు సందర్భంగా గురువారం పాఠ శాలలో విద్యను అభ్యసించే అమ్మానాన్న లేని 9 మంది విద్యార్థులకు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హెమ్ సింగ్ మాట్లా డుతూ పెళ్లి రోజు సందర్భంగా దుబారా ఖర్చు చేయకుండా ఈ విధంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. విద్యార్థులు హెమ్ సింగ్ దంప తులకి కృతజ్ఞతలు తెలియజేసి, సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్, ఉపాధ్యాయులు హనుమండ్లు, బన్సి లాల్ , సాయిలు , రాములు , నిర్మల ,శ్రీనివాస్, కేశ్య, పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల సమాచారం కోసం ఫోన్ నెంబర్లు.

**సూర్య - మోపాల్,**



ఆర్టీసీ బస్సుల్లో నిత్యం ప్రయాణించే వారికి, గుడ్ న్యూస్ చెప్పింది.బస్సుల రాకపోకలు వివరాల కోసం ప్రత్యేకంగా సేవలు అందుబాటులోకి తెచ్చింది, నిజామాబాద్ రీజియన్ ఆర్టీసీ ప్రయాణి కుల బస్సుల రాకపోకల వివరాలు తెలుసుకు నేందుకు ఫోన్ నెంబర్లు ఏర్పాటు చేసినట్లు ఆర్ఎం జ్యోత్స్న పేర్కొన్నారు. ఆర్మూర్ (7382842133),బోధన్ (9849500725), బాన్స్ వాడ (9491105706), కామారెడ్డి (7382843747),నిజామాబాద్ (9959226022),ఫోన్ చేసి బస్సుల వివరాలు తెలుసుకోవచ్చన్నారు.

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు

### - బిచ్కుంద డివిజన్ వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అమీనాబి

**సూర్య నిజాంసాగర్**



రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుం టామని బిచ్కుంద డివిజన్ వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అమినాబి అన్నారు. గురువారం ఆమె నిజాం సాగర్ మండలంలోని ప్రాథమిక వ్యవసా య సహకార సంఘాలు, ఎరువుల దుకాణాలు మరియు గాయత్రి చక్కెర కర్మాగారం లో ఉన్న ఎరువుల గోదాములను తనిఖీ చేశారు. యూరి యా మరియు ఇతర ఎరువుల నిల్వలు, నిల్వ పట్టికలు, నిల్వ రిజిస్టర్ లు పరిశీలించారు. ఆధార్ కార్డు తీసుకుని వచ్చిన రైతులకు ఈ పాస్ యంత్ర ం ద్వారా అవసరమైన ఎరువులు విక్రయించాలని ఆదేశించారు. అధిక ధరలకు ఎరువులు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు నిజాంసాగర్ మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, ఏఈఓ సాగర్ గారు, సిఈఓ సాయిలు, ఎరువుల దుకాణాల వ్యాపారులు ఉన్నారు.

## వ్యవసాయ విస్తరణ అధికారులు ట్రైనింగ్ ఇచ్చిన - ఏ.డి.ఏ

**సూర్య రాజంపేట**



ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్) ని కేటాయిం చాలని కేంద్రం నిర్ణయించింది. ఫార్మర్ రిజిస్ట్రీ పేరుతో అప్ ను రూపొందించి వ్యవసాయ శాఖ కు బాధ్య తలు అప్పగించింది. ఈ ఫార్మర్ రిజిస్ట్రీలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా ప్రాంతాలకు చెందిన రైతుల వివరాలు నమోదు చేస్తారు. ఈ అప్ యొక్క వివరాలు, రైతుల వివరాల నమోదు ప్రక్రియ గురించి కామారెడ్డి ఏడిఏ అపర్ణ కామారెడ్డి డివిజన్ లో ఉన్న ఏఓలకు రాజంపేట రైతు వేదికలో ట్రైనింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో తబసుమ్, కామారెడ్డి ఏవో పవన్, బీబీపేట్ ఏవో నరేంద్ర, పాల్వంచ ఏవో శ్రీనివాస్, భిక్నూర్ ఏవో శోభ, దోమకొండ ఏవో మణిదీపిక, రాజంపేట ఏవో శృతి, మాచారెడ్డి ఏవో పవన్ కామారెడ్డి డివిజన్ ఏఈవోలు పాల్గొన్నారు...

## వేల్పూర్ పోషణ పక్షం కార్యక్రమం

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ నందు పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు సీమంతం,కార్యక్రమం ఆరు నెలల నుండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషారాణి గర్భిణీ స్త్రీలకు పోషకా హారము ఐఎఫ్ఎ మాత్రల గురించి అవగాహన కలిగించారు. గర్భిణీ స్త్రీలు పోషకాహారాన్ని సమృద్ధిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిహెచ్ఓ నారాయణ, శ్రీనివాస్, ఏఎన్ఎంలు సమంత, రాధిక, అంగన్వాడి టీచర్లు వసంత, వీణ, సరోజ, మీనా కుమారి, రూపలత, మంజుల, శ్రావన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలలో యు డైస్ ప్లస్ లో నమోదైన వివరాలను పరిశీలించిన పరిశీలకురాలు

**సూర్య నిజాంసాగర్**




రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలతో ప్రభుత్వ పాఠశాలలో గతంలో యు డైస్ ప్లస్ లో నమోదు చేసిన వివ రాలను డైట్ కళాశాల కు చెందిన లెక్చరర్ మైక్ హస్సీనా పరిశీల కురాలుగ వచ్చి గురువారం పరిశీ లించారు. ఆమె నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట కాంప్లెక్స్ పరిధిలోని మాగి ప్రాథమికోన్నత పాఠశాల , గోర్గల్ ప్రాథమిక పాఠశాల లలో పాఠశాలల్లోని విద్యార్థుల సంఖ్య పాఠశాల గదుల సంఖ్య ,మరుగు దొడ్ల సంఖ్య, ఉపాధ్యాయులు పనిచేయుచున్న వారి వివరాలను, కిచెన్ గార్డెన్, తాగునీటి సదుపాయాలు, ఇంటర్నెట్ సదుపాయాలు కరెంట్ సదుపాయం స్మార్ట్ విద్యా బోధన తదితర అంశాల వివరాలను పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి బి. శ్రీధర్ కుమార్ , గోర్గల్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉపాధ్యాయులు శివశంకర్, మాగి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సమీనా బేగం ఉపాధ్యాయులు భీమ్ రావు, ప్రవళిక, విగ్నేశ్వరి శైలజ తదితరులు పాల్గొన్నారు.

# చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోండి

## - బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ డిమాండ్

సూర్య మోర్తాడ్


ప్రభుత్వపరంగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తుండగా ఒక పథకం ప్రకారం అడ్డుకొని, కార్యక్రమాన్ని గందరగోళంగా మార్చిన వారిపై చర్యలు తీసుకోవాలని, బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అయన మాట్లాడారు. బుధవారం భీంగల్ మండల కేంద్రంలో రాష్ట్ర మంత్రి, జిల్లా ఇన్చార్జ్ జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుండగా ఉద్దేశపూర్వకంగా కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్యకర్తలను ఉసిగొలిపి గందరగోళం సృష్టించారన్నారు. దీనికి పూర్తి బాధ్యత బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అని అన్నారు. ప్రశాంత్ రెడ్డి తో పాటు కార్యకర్తలు, వ్యవహరించిన తీరు అనుమానాస్పదంగా ఉందన్నారు. గత రెండు




రోజుల ముందు నుండి ఒక ప్రణాళిక రూపొందించుకొని, కావాలనే చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందని సునీల్ కుమార్ ఆరోపించారు. బిఆర్ఎస్ కార్యకర్తలని ప్రేరేపించి, గొడవకు కారణమైన ప్రశాంత్ రెడ్డి తీరు మార్చుకోవాలని హితబోధ చేశారు. ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉంటుంది, కానీ దానికి పద్ధతులు ఉంటాయ న్నారు. ఏకంగా భౌతికమైన దాడులకు దిగడం చూస్తే, వారికి నియోజకవర్గ ప్రజలపై ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డికి ఎంత మట్టుకు గౌరవం ఉందో ఈ సంఘటన పరిస్థితులు చూస్తే అర్థమవుతుందన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు ఒక్క నాడైనా కాంగ్రెస్ పార్టీ తరపున కనీసం కార్యకర్త అయిన మీ ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకున్నారా అని ప్రశ్నించారు. ఏదైనా సమస్య ఉంటే నాయకుల, అధికారుల దృష్టికి తీసుకురావాలి, కానీ ఇలా దాడులకు పాల్పడటం పద్ధతి కాదన్నారు. ఏకంగా పోలీసుల పైకి భౌతిక దాడులకు దిగడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సునీల్ కుమార్ తెలిపారు. ప్రజాస్వామ్యానికి విలువనిస్తూ, ప్రశాంత్ రెడ్డికి ప్రభుత్వపరంగా ప్రోటోకాల్ గౌరవమిస్తూ, వారికి విలువనిస్తే, ప్రభుత్వ కార్యక్రమాలను అడ్డుకోవడం ఇదేం పద్ధతి అన్నారు. ఇప్పటికైనా తన తీరు మార్చుకోవాలని, గౌరవం అనేది ఇచ్చి పుచ్చుకోవాలని, లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో దాడులకు పాల్పడిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని, పోలీసులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## 14 లక్షల వ్యయంతో కొత్త బ్రేకర్‌ను ఏర్పాటు

సూర్య రాజంపేట



పల్వంచ మండలంలోని భవాని పేట గ్రామంలో గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామంలో ఏజెఎల్ గ్రామ టౌన్ లో విద్యుత్ సమస్య ఉన్నందున ఇట్టి సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి విన్నవించడం జరిగింది. గ్రామ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వ సలహాదారు వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ అధికారులు కి గ్రామంలో ఉన్నటువంటి విద్యుత్ సమస్యను పరిష్కరించాలని తెలుపడం జరిగింది.కావున ఇట్టి సమస్యను విద్యుత్ అధికారులు సర్వేష్లో నూతనంగా బ్రేకర్ ను సుమారు 14 లక్షలతో నూతన ఏజెలు గ్రామ టౌన్ వేరువేరుగా బ్రేకర్ ను ఏర్పాటు చేసి గురువారం ప్రారంభించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారి జిల్లా ఎస్.సి శ్రావణ్ కుమార్. డి. ఈ చక్రవర్తి. ఏ.ఈ జ్యోతి.గ్రామ మాజీ సర్పంచ్ మద్దెల రాజు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ములుగు రాజు. సింగల్ విండో డైరెక్టర్ నారెడ్డి రవీందర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల యూత్ అధ్యక్షుడు మంద సమరసింహారెడ్డి. కాంగ్రెస్ పార్టీ పాల్గొనడం జరిగింది ఇట్టి సమస్యను అడగగానే గ్రామ ప్రజల సౌకర్యార్థం పరిష్కరించిన ప్రభుత్వ సలహాదా మహమ్మద్ అలీ షబ్బీర్ కి గ్రామ ప్రజలు అందరూ కూడా ధన్యవాదాలు తెలుపడం జరిగింది..

## కల్లు లేక వింతగా ప్రవర్తిస్తున్న మల్లాపూర్ గ్రామస్తులు

సూర్య,బీర్కూర్



బీర్కూర్ మండల కేంద్రంలోని మల్లాపూర్ గ్రామస్తులు కల్లు లేక వింత చేష్టలతో అవస్థలు పడుతు న్నారు వివరాల్లోకి వెళితే గత వారం రోజుల క్రితం బీర్కూర్ మండలంలోని దామరంచ గ్రామంలో మరియు నసుల్లాబాద్ మండలంలోని దుర్కి గ్రామంలో కల్తీ కల్లు వ్యవహారంతో కల్లు బాధితులు అనారోగ్యం పాలై 90 మంది ఆసుపత్రి పాలయ్యారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అలాగే సబ్ కలెక్టర్ కిరణ్మయి కల్తీ కల్లు వ్యవహారంపై తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. కల్తీ కల్లు తయారు చేస్తున్నటువంటి దుకాణాల పై దాడి చేసి అబ్కారీ శాఖ ఆధ్వర్యములో కల్లు దుకాణాలను మూసివేశారు. గ్రామంలోని మహిళలు మరియు కూలి పనులకు వెళ్లే వారు రోజు సాయంత్రం కల్లు తాగే అలవాటు ఉండడంతో కల్లు దుకాణాలకు అలవాటుపడ్డ గ్రామస్తులు కల్లు దొరక్క పోవడంతో రహదారి వెంబడి పరిగెత్తడం, పిచ్చిపిచ్చిగా అరవడం చేస్తూ కుటుంబ సభ్యులను కలవర పెడుతున్నారు. ఈ విషయం పై గ్రామంలోని పలువురిని ప్రశ్నించగా కల్తీ కల్లుకు అలవాటు పడి కల్లు దొరక్క పోవడంతో ఈ విధంగా ప్రవర్తిస్తున్నారని దయచేసి దుకాణాలలో నాణ్యమైన కల్లు అందే విధంగా చూడలని గ్రామస్తులు ఆందోళన చేపట్టా రు. గ్రామస్తుల వింత వింతగా ప్రవర్తించడంతో బీర్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గిరీష్ గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కల్తీ కల్లు తాగడం వల్ల జరిగే అనర్థాల పైన గ్రామస్తులకు వివరించారు.

## వడ్డీ వ్యాపారి ఇంటిపై పోలీసుల దాడి

సూర్య- నవీపేట్



సుభాష్ నగర్ కు చెందిన క్రాంతి కుమార్ ఏమున్న వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. నవీపేట్ ప్రాంతంలో పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీకి డబ్బులు అప్పుగా ఇస్తూ అమాయకమైన ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్న పక్క సమాచారంతో సిపి చైతన్య కుమార్ ఆదేశాల మేరకు గురువారం అతని ఇంటిపై సిబ్బందితో కలిసి దాడి చేసి అతనిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. వడ్డీ వ్యాపారి అమాయకులైన నిరుపేదలకు అధిక వడ్డీకి డబ్బులను ఇస్తూ వారి వద్ద 103 వేరువేరు పేర్లపై ఉన్న ప్రామిసరీ నోట్లు వాటి విలువ సుమారు 30 లక్షల వరకు ఉంటుందని, రోజువారి ఫైనాన్సుకు సంబంధించి 14 చిన్న నోట్ బుక్కులు, ఏడు లాగు నోట్ బుక్కులు సీజ్ చేశామని. అతను ఎలాంటి లైసెన్స్ లేకుండా డైలీ ఫైనాన్స్ తో పాటు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నాడన్న కారణంతో అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అమాయక ప్రజలను పట్టిపీడిస్తున్న వడ్డీ వ్యాపారంపై సిపి చైతన్యకుమార్ ప్రత్యేక నిఘా పెట్టి అమాయక ప్రజల నడ్డి విరుస్త కోట్లకు పడగలెత్తిన వడ్డీ వ్యాపారులపై ప్రత్యేక దృష్టి పెట్టి కొరడా ఝుళిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

## స్నేహితుడి అంత్యక్రియలకు ఆర్థిక సాయం చేసిన చిన్ననాటి మిత్రులు

సూర్య ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెందిన పామయ్యగారి శ్రీకాంత్ గౌడ్ కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ పోలీస్ స్టేష న్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే గత కొన్ని రోజులు గా శ్రీకాంత్ గౌడ్ అనారోగ్య సమస్యల తో బాధపడుతున్నాడు. ఇటీవల పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి వైద్యం అందిస్తున్నారు. శ్రీకాంత్ గౌడ్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బుధవారం రాత్రి చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా తమ చిన్ననాటి మిత్రుడైన శ్రీకాంత్ గౌడ్ మృతి చెందడంతో పదవ తరగతి బ్యాచ్ కు చెందిన స్నేహితులు గురువారం అంత్యక్రియల సందర్భంగా 25 వేల నగదును అందజేశారు.

## పశువులకు గాలి కుంటు టీకాలు

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని లింగంపల్లి ఖుర్దు గ్రామంలో గురువారం పశువులకు గాలికుంటు టీకాలు వేసినట్లు పశు వైద్యాధికారి హాన జోనస్ తెలిపారు.గ్రామంలో పశు వైద్య క్యాంప్ ఏర్పాటుచేసి గ్రామంలోని 54 పశువులకు గాలికుంటు టీకాలు వేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యుడు సంజయ్ కుమార్,వివి రవి,ఓఎస్ ఫస్యుద్దీన్,గోపాల మిత్రులు ఎజాస్,రమేష్,మల్లేష్ పాల్గొన్నారు.

## రెండవ రోజు విగ్రహ మూర్తులకు పూజ కార్యక్రమాలు

సూర్య రెంజల్



మండలంలోని కందకుర్తి లో గల స్కంద ఆలయంలో విగ్రహ ల ప్రతిష్ఠాపన మహో త్సవ కార్యక్ర మంలో భాగంగా మొదటి రోజు శ్రీ విఘ్నేశ్వర- శ్రీ కుమారస్వామి (స్కంద)- శ్రీ రుక్మిణి పాండురంగ- శ్రీ కేశవ మూర్తి విగ్రహాలకు వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజ కార్యక్రమాలను చేపట్టారు. గురువారం రెండవ రోజు సందర్భంగా గోపూజ, విగ్నేశ్వర పూజ, నవగ్రహాల మండ పూజ, వాస్తు పూజ, ఆవాహిత మండల హోమము, విగ్రహ మూర్తులకు పుష్ప, ఫలాలతో దివాసము చేపట్టారు. శుక్రవారం రోజున గోపూజతో మొదలుకొని యంత్ర ప్రతిష్ఠాపన, శిఖర యంత్ర ప్రతిష్ఠాపన, బలిదానము, పూర్ణహుతి, హారతి మంత్ర పుష్పములను చేసి ఆలయంలో విగ్రహాల ప్రతిష్ఠాపనను కార్యక్రమా లను శ్రీశ్రీశ్రీ విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా చేపట్టడం జరుగుతుందన్నారు. చివరి రోజు మహా అన్నప్రసాద కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి హిందూరీ ధర్మకర్తలు, ఆర్ఎస్ఎస్ ధర్మకర్తలు,ప్రముఖులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### - పశు వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్

సూర్య, నాగిరెడ్డిపేట్



పశువుల పెంపకం దారులు పశువుల్లో వచ్చే గాలికొంటు వ్యాధి నివారణ కోసం తప్పని సరిగా టీకా లను వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్ కోరారు. గురువారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో 146 ఆవులు, 213 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా లను వేసినట్లు ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో నోటిలో, కాళ్ల గిట్టల్లో పుండ్లు పడడం, నోటి నుండి చొంగ కారడం, జ్వరం రావడం తదితర లక్షణాలు కనిపిస్తాయని వీటి నివారణకు ముందస్తు జాగ్రత్తగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి అరుణ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ విజయ, ఓఎస్ లు గౌస్, జయరాజ్, గంగారం రైతులు పాల్గొన్నారు.

## పోలీసుల మెరుపు దాడులు

సూర్య,భీమ్‌గల్

భీమ్‌గల్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో ఫైనాన్స్ వ్యాపారులపై గురువారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. జిల్లా పోలీస్ కమీషనర్ పి. సాయిచైతన్య ఆదేశాల మేరకు దాడులు జరిపారు. ఇతర మండలానికి చెందిన పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. అధిక వడ్డీలకు ( ఇంట్రెస్ట్ ) డబ్బులు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనే ఫిర్యాదుల మేరకు దాడులు నిర్వహించడం జరిగింది. పట్టణం లోని ఇద్దరు, బెజ్జోరా గ్రామానికి చెందిన మరొక వడ్డీ వ్యాపారుల ఇంట్లో సోదాలు నిర్వహించినట్లు సమాచారం. సోదాల్లో వడ్డీ లకు ఇచ్చిన వారి ప్రామిసరి నోట్స్, ఇతర డాక్యుమెంట్ లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగినట్లు సమాచారం. పోలీసుల మెరుపు దాడులతో వడ్డీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగేడుతున్నాయి. కొందరు వడ్డీ వ్యాపారులు దాడుల విషయం తెలుసుకుని ఇండ్లలో దాచి పెట్టుకున్న డాక్యుమెంట్లను రహస్య ప్రదేశానికి తరలించినట్లు సమాచారం.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో గంగాధర్

సూర్య నిజాంసాగర్



మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ గురువారం పరిశీలించారు. మండలంలో పైల ట్ ప్రాజెక్టుగా ఎంపికైన సుల్తాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, బేస్మెంట్ వరకు పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఇందిరమ్మఇండ్ల డిఈఈ గోపాల్ , హౌసింగ్ ఏఈ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఛలో సెక్రటేరియట్ వెళ్లకుండా ముందస్తు అరెస్టులు

## - ముమ్మాటికీ అప్రజాస్వామిక చర్య - తె.యూ తాత్కాలిక అధ్యాపకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తాత్కాలిక అధ్యాపకుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తె.వి.వి దక్షిణ ప్రాంగణ తాత్కాలిక అధ్యాపకులు 17 న తలపెట్టిన ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విఫలం చేయడానికి పోలీసులు గురువారం ఉదయం ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ లకు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా తాత్కాలిక అధ్యాపకులు మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్లను సెక్రటేరియట్ సాక్షిగా అడగడానికి వెళ్లిన మమ్మల్ని ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమైన చర్యగా భావిస్తున్నామని అన్నారు. అధ్యాపకుల అరెస్టును నిరసిస్తూ దక్షిణ ప్రాంగణంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు ర్యాలీని తీసి అధ్యాపకులను అరెస్టు చేయడం సరికాదని అన్నారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని మా ప్రభుత్వం వస్తే మీకు న్యాయం చేస్తామని చెప్పి



కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో రాష్ట్రంలోని 12 యూనివర్సిటీలలోని తాత్కాలిక అధ్యాపకులకు 50 వేలతో కూడిన 12 నెలల వేతనం అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించడం తమ పట్ల చూపిన తీవ్రమైన వివక్షగా వారు అభివర్ణించారు. ఇది చాలదన్నట్టు జీవో 21 ను తీసుకువచ్చి గత కొన్ని దశాబ్దాల కాలంగా వివిధ విభాగాలలో అరకొర జీతాలతో పనిచేస్తున్న తమకు కనీసం తమ సర్వీసును పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయాలను చేయడం ఎంతవరకు సబబు అని ప్రభుత్వాన్ని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే తమ న్యాయమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకొని తమను, తమనే నమ్ముకున్న కుటుంబాలను రోడ్డు పాలు చేయకుండా సరైన నిర్ణయాన్ని తీసుకొని తమకు తక్షణమే న్యాయం చేయాలని వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పత్రికల ముఖంగా కోరడం జరుగుతుందని తమ ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టులను నిరసిస్తూ మద్దతు తెలిపిన భారతీయ మజ్దూర్ సంఘ కార్మిక విభాగం స్టేట్ ప్రెసిడెంట్ సందుగారి రవీందర్ రెడ్డి. కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ముందస్తు అరెస్టులు చేసిన అధ్యాపకులలో డా. సునీల్ కుమార్, శ్రీకాంత్ గౌడ్, విజయ్ కుమార్ ఉండగా, భిక్కనూర్ పోలీస్ స్టేషన్లో డా. ఇంద్రకరణ్ రెడ్డి, డా. కనకయ్య, డా. శ్రీను కేతవత్, పోతన, బాన్సువాడ పోలీస్ స్టేషన్ లో డా. ఆఫ్రిన్ బేగం ఉన్నారు.

# ఏకకాలంలో కొనుగోలు కేంద్రాలు స్కూల్ యూనిఫార్మ్స్ పూర్తి చేయండి

## - డిఆర్డిఓ సురేందర్

**సూర్య పిట్లం**

పిట్లం మండల సమాఖ్య నందు పిట్లం, పెద్ద కొడప్ గల్, జుక్కల్, బిచ్కుంద మండలాల వివో ఏ , సీసీ, ఏపీఎం లకు జిల్లా డి ఆర్ డి ఓ సురేందర్ సమీక్షా సమావేశం నిర్వహించరు. ఈ సమావేశంలో



ప్రతి వివో ఏ ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండి ప్రతి ఆక్టివిటీలో ప్రణాళిక తో ముందుకు వెళ్లాలని తెలియ జేయడం జరిగింది. ధాన్యం కొనుగోలు & స్కూల్ యూనిఫామ్స్ స్టిచ్చింగ్ ఏక కాలంలో జరగాలని... అదేవిధంగా మహిళా శక్తి, బ్యాంకు లింకేజీ, సంస్థ నిర్మాణం, సూక్ష్మ ఎంటర్ ప్రైజెస్, లోకోస్, అజీవిక,ప్రతి గ్రామ సంఘం ఒక మంచి ఆదాయం వచ్చే కార్యక్రమం చేపట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమలో డీపీఎం లు సుధాకర్, రమేష్ బాబు, ఎంపీడీవో కమలాకర్, ఏపీఎం శిరీష, ఆయా మండలాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించాలి

## -సిఆర్పి సత్యం

**సూర్య,లింగంపేట్**

ఉన్నత స్థాయిలో ఎదగడానికి చదివే ముఖ్యమని సిఆర్పి సత్యం విద్యార్థులకు సూచించారు. గురువారం లింగంపేట్ మండలంలోని భవానిపేట, కొండాపూర్, భవానిపేట్ హరిజనవాడ,



ప్రాథమిక పాఠశాలలోని 5 వ తరగతి విద్యార్థులకు క్రింది తరగతుల విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరైన సిఆర్పి సత్యం మాట్లాడారు విద్యార్థులు క్రమశిక్షణతో మెసులుకుంటూ ఉన్నత చదువులో రాణించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో విద్యను మధ్యలో ఆపవద్దని సూచించారు.తమకు విద్య నేర్పిన గురువులకు జన్మించిన అమ్మ నాన్నకు పేరు తెచ్చే విధంగా ఉన్నత చదువులు చదువు తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఆటపాటలతో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల,గోవర్ధన్ లాల్, హరీష్,ఉపాధ్యాయులు రమేష్,ప్రశాంత్ గౌడ్, రాజేశ్వరి,భూపతి విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గురుక సుజాతకు ఆస్పత్రి లో వైద్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ కింద మంజూరు అయిన 47 వేల రూపాయలు చెక్కుని గ్రామ కాంగ్రెస్ పార్టీ



యువజన అధ్యక్షుడు సచిన్ అందజేశారు. బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ సునీల్ రెడ్డి ఇట్టి చెక్కును మంజూరు చేయించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమీషనర్ కు పదోన్నతి

**సూర్య,భీమ్‌గల్**



భీమ్‌గల్ మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ కు పదోన్నతి లభించింది. ఈ నెల 16న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు జీవో విడుదల చేయడం జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా 31 మంది మున్సిపల్ కమీషనర్లకు గ్రేడ్ 3 నుండి గ్రేడ్ 2 కు పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారి చేసింది. బాసర మల్టీ జోన్ వన్ లో పదోన్నతి పొందిన వారిలో 11 మంది ఉన్నారు. 11 మందిలో భీమ్‌గల్ మున్సిపల్ గోపు గంగాధర్ ఒకరు. జీవో నంబర్ 214 ద్వారా ప్రభుత్వం మున్సిపల్ అడ్మిస్ట్రేషన్ శాఖ ద్వార ఉత్తర్వులు వెల్లడించడం జరిగింది. పదోన్నతి పొందిన మున్సిపల్ కమీషనర్ గంగాధర్ కు మున్సిపల్ సిబ్బంది, స్థానిక అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం - పోచారం

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ ఎస్ఆర్ ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీన జరగను న్న కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని తెలంగాణ



రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులతో ఆయనసమీక్ష సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యను అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలం కోమన్ పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సారెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని దళారులను ఆశ్రయించవద్దని సూచనలు చేశారు.



ఈ కార్యక్రమంలో ఐకెపి సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దామోదర్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కోమన్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సత్యనారాయణ, యూత్ ప్రెసిడెంట్ సచిన్ కోమన్ పల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు రాజేశ్వర్, కోమన్ పల్లి ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నరేష్, వీడిసి సభ్యులు గ్రామ శాఖ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమల్లరెడ్డికి బస్సు సర్వీస్ ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామానికి గురువారం జిల్లా కేంద్రం నుండి నూతన ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు సర్వీసును కామారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ




బస్సు గ్రామానికి చేరుకోగానే గ్రామ నాయకులు పల్లె వెలుగు బస్సుకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ ప్రయాణికుల రద్దీ దృశ్య గ్రామానికి ప్రత్యేక పల్లె వెలుగు బస్సును ఏర్పాటు చేసిన ఆర్టీసీ డిపో మేనేజర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోడూరి సాయ గౌడ్, నాయకులు రాజలింగం, అఖిలపక్ష నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# పార్ట్ టైం అధ్యాపకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు

**సూర్య- బిక్కనూర్**

విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, భారతీయ మజ్దూర్ సంఘ కార్మిక విభాగ రాష్ట్ర అధ్యక్షుడు సందుగారి రవీందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చలో సెక్రటేరియట్ వెళుతున్న పార్ట్ టైం అధ్యాపకులను అరెస్టు చేసి బిక్కనూర్ పోలీస్ స్టేషన్ కు తరలించిన విషయం తెలుసుకొని ఆయన అధ్యాపకులను పరామర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుకునే హక్కు కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని ఆయన విమర్శించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో అధ్యాపకులు డాక్టర్ ఇంద్రకరణ్ రెడ్డి, డాక్టర్ కనకయ్య, డాక్టర్ శీను, పోతన ఉన్నారు

# ఇసుక వేలం వేసిన అధికారులు

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ మండలం బడా భీమ్‌గల్ లో అధికారులు సీజ్ చేసిన 84 ట్రిప్పుల ఇసుక ను అధికారులు వేలం వేశారు. సీజ్ చేసిన ఇసుకను ప్రభుత్వ సీసీ రోడ్ల కొరకు అని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు.దాంతో జిల్లా మైనింగ్ అధికారులు, రెవిన్యూ అధికారులు సీజ్ చేసిన ఇసుక ను వేలం వేసేందుకు ప్రకటన విడుదల చేశారు. గురువారం నిర్వహించిన వేలం పాటకు 12 మంది ధరవత్తు చెల్లించి వేలంలో పాల్గొన్నారు. ఇందులో నుండి ఆరుగురు వ్యక్తులు రూ 175900, లకు 84 ట్రిప్పుల ఇసుక ను దక్కించుకున్నారు. వేలం తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఆర్ఐ సాయగౌడ్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మృతి చెందిన ఆపరేటర్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం

**సూర్య,లింగంపేట్**

గుండెపోటుతో మృతి చెందిన ఆపరేటర్ నర్సింలు భార్య లక్ష్మికి గురువారం ప్రభుత్వ అటెన్డర్ ఉద్యోగ ఆర్డర్




కాపీని ఏడిఏ మల్లేష్ చేతుల మీదుగా అందజేశారు. లింగంపేట్ మండల కేంద్రంలోని 33/11 కేవి సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా విధులు నిర్వహించిన కేందర్ల నర్సింలు గత 15 నెలల క్రితం గుండె పోటుతో మృతి చెందారు.ఆపరేటర్ పై ఆధారపడిన కుటుంబానికి ఉపాధి కల్పించే పథకం కింద లింగంపేట్ సబ్ డివిజనల్ కార్యాలయంలో మృతి చెందిన ఆపరేటర్ భార్యకు అటెండర్ గా పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని ఏడిఏ తెలిపారు.వీరి వెంట ఏఈలు సాయినాథ్,హరీష్ రావు,సబ్ ఇంజనీర్ అశోక్,లైన్మెన్లు రాజా గౌడ్,వాయిద్, ఆదిరెడ్డి,కాశీరాం,తదితరులు ఉన్నారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన పోచారం

**సూర్య -బాన్సువాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మహిళలకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్లను రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



తో కలిసి అందజేశారు.బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉచిత కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదప్రజలకు చేయూతనివ్వడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతుం దన్నారు. రాజకీయాలకు క తీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికిఅందజేస్తామన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి కామారెడ్డి జిల్లా కార్పొరేషన్ ఏడి దయానంద్, పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి 'భూ భారతి' చట్టం దోహదం

## - అవగాహన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



**సూర్య కమ్మర్‌పల్లి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూ భారతి' నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అన్నారు. నిజామాబాద్ జిల్లా బాల్కొం డ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో భూభారతి నూతన చట్టంపై రైతులకు గురువారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సులలో కలెక్టర్ పాల్గొని, భూ భారతి చట్టంపై, అందులో ని అంశాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేష న్ ద్వారా వివరిస్తూ రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్(Record of Right)చట్టం తెచ్చి ందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూము లకు భరోసా లభిస్తుందని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి వెసులుబాటు కల్పించే ఈ చట్టంపై అవగాహనను ఏర్పర్చుకో వాలని, భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్విని యోగం చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలా లలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగా త్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మే నెల మొదటి వారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రెవెన్యూ గ్రామాలలో భూ భారతి చట్టాన్ని అమలు చేస్తారని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో భూ భారతి నూతన చట్టంపై సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ అధికారులే గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని, నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. భూ వివాదాల విషయ ంలో అప్పీలు చేసుకున్న పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం సమకూరుస్తారని సూచిం చారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ. చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డుల ను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్య లు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు ఈ చట్టం ఉపయోగ పడుతుందన్నారు. వ్యవ సాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, భూమి కలిగిన ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 'భూధార్' కార్డు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూము లకు సంబంధించిన వివరాలను పరిశీ లించుకోవచ్చని తెలిపారు. ప్రతి సంవ త్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికా ర్డులను అప్డేట్ చేయడం జరుగు తుందన్నారు.కాగా, భూ సమస్యలు, లోటుపాట్ల సవరణ వంటి వాటి కోసం రైతులు మధ్యవర్తులను, దళారులను ఆశ్రయిం చవద్దని, ఎవరికీ ఎలాంటి డబ్బులు ఇవ్వకూ డదని సూచించారు. అసైన్ మెంట్ భూములకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని కీలక అంశాలైన భూరికా ర్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూము ల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటే షన్, సాదా బైనామాల క్రమబద్దీకరణ, పట్టా దారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డు ల నకలు పొందడం ఎలా అనే అంశాల పై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూ భారతి చట్టం ద్వారా పరిష్కా రం లభిస్తుందని అన్నారు. అనం తరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహా లను కలెక్టర్ నివృత్తి చేశారు. ఇందు లో ఇంకా ఈ నూతన చట్టంలో ఎలాంటి అంశా లు చేరిస్తే బాగుంటుందనే దాని పై సలహాలు సూచనలు చేయవచ్చని అన్నారు. ఈ సదస్సు లలో ఆర్మూర్ ఆర్డీఓ రాజా గౌడ్, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను పక్కాగా పరిశీలించాలి

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలను పక్కాగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం సాయంత్రం ఎంపీడీఓ, ఎంపీఒ, ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్‌లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ, ఈ నెల 18 నుండి 21 వరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులను పరిశీలించాలని, నిరుపేదలు, మట్టి ఇండ్లు, రేకుల షేడ్, గుడిసెల్లో నివసిస్తున్న వారిని గుర్తించాలని తెలిపారు. ఈ నెల 22 నుండి 30 వరకు ఇందిరమ్మ కమిటీలు ఇచ్చిన జాబితాలోని లబ్ధిదా రులు ఎంపీడీఓలు, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపిఓ లు, పంచా యతీ రాజ్, హౌసింగ్, తదితర గెజిటెడ్ అధికారులు బాధ్యతగా వెరి ఫై చేయా లని అన్నారు. ఒక కుటుంబంలో ఒకరికి మాత్రమే ఇల్లు మంజూరు చేయవలసి ఉంటుందని తెలిపారు. అట్టి పరిశీలించిన జాబితాలను మే 2 వ తేదీన సంబంధిత గ్రామ పంచాయతీ/వార్డ్ లో బోర్డుపై ప్రదర్శించడం జరుగు తుందని తెలిపారు. మే 3 నుండి 5 వరకు వెరిఫై చేసిన జాబితా ను జిల్లా మంత్రి గారి ఆమోదమునకు సమర్పించాలని, అట్టి జాబితాలోని లబ్ధిదారుల వివరాలు ఆన్లైన్ లో అప్ లోడ్ చేసి, జిల్లా కలెక్టర్ గారి మంజూరు ఉత్తర్వులు పొందాలని తెలిపారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఎంపీడీఓ లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిఓ లు, తదితరులు పాల్గొన్నారు.

### మాచారెడ్డి, రామారెడ్డి పోలీస్ స్టేషన్లను

# ఆకస్మిక తనిఖీలు చేసిన, జిల్లా ఎస్పీ

### - స్టేషన్ రికార్డులు, హిస్టరీ షీట్స్ ఎలాంటి పెండింగ్ లేకుండా చూసుకోవాలి

## - జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లా ఎస్పి రాజేష్ చంద్ర, ఆకస్మికంగా గురువారం రోజున మాచారెడ్డి మరియు రామారెడ్డి పోలీస్ స్టేషన్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ల పరిసరాలను పరిశీలించి, స్టేషన్‌లో ఉన్న రికార్డులను పరిశీలించి, పోలీస్ స్టేషన్ పనితీరును తెలుసుకొని, పోలీస్ స్టేషన్ల సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకుని స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామ పోలీసు అధికారుల (విలేజ్ పోలీస్ ఆఫీసర్) కు కేటాయించబడిన గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేసులో దర్యాప్తులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపి అదేవిధంగా విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, సిబ్బంది అధికారులు స్టేషన్ కు వచ్చిన వారితో మర్యాదగా మాట్లాడాలని, సిబ్బంది అధికారులు 24ల7 అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో కృషి చేయాలని అన్నారు. హిస్టరీ షీటర్స్, సస్పెక్ట్స్ మరియు పాత నేరస్తులపై నిఘా ఉంచాలని, నైట్ బీట్, పెట్రోల్లింగ్ అధికారులు విధి నిర్వాహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సిబ్బంది వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పిపోలీసులకుసూచించారు.

# రాష్ట్ర నాయకులు క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలి

## - ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



హైదరాబాద్ గాంధీ భవన్ లో గురువారం రోజున నిజామాబాద్ పార్లమెంటు స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించిన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , ఉమ్మడి నిజాంబాద్ జిల్లా నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర నాయకులు ఢిల్లీ చుట్టూ హైదరాబాద్ చుట్టూ తిరగడం మాని రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టు కొని క్షేత్రస్థాయిలో సామాన్య కార్యకర్తలకు అందుబాటులో ఉండి కార్య కర్తలకు సమస్యలను తెలుసుకొని పనిచేయాలని ఆమె జిల్లా రాష్ట్ర నాయ కులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో కాంగ్రెస్ను గెలిపించే దిశగా ప్రతి ఒక్క నాయకులు కార్యకర్తలు కృషి చేయా లని సూచి ంచారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొ న్నారు. కాంగ్రెస్ పార్టీని సంస్థగతంగా పటిష్టం చేయడా నికి స్థానిక ఎన్నికల్లో ముందుకి వెళ్లడం గురించి ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసు కెళ్లడం జై బాపూ జై భీమ్ జై సంవిధాన్.ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి అందరు పనిచేయాల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో పాటు ఇతర నాయకులు పిసిసి ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కలశ యాత్ర కి విశ్వబ్రాహ్మణ సభ్యులు

**సూర్యకామారెడ్డి జిల్లా ప్రతినిధి**




విశ్వశాంతి లోక కళ్యాణర్థం అఖిల విశ్వ గాయత్రి పరివార్, హరిద్వార్ ఆధ్వర్యంలో 108 కుండముల గాయిత్రి జ్ఞాన మహాయజ్ఞం ఈనెల 20న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నగర్ కాలనీలో నిర్వహించ నున్నట్లు స్వాములు తెలిపారు. విశ్వశాంతి లోకకళ్యాణార్థం చేపట్టిన ఈ కలశ యాత్ర గురువారం కామారెడ్డి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘంకు చేరుకుందన్నారు. ఈ సందర్భంగా విశ్వ బ్రాహ్మణులు కలశ యాత్రకు స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో స్వాములు మాట్లాడుతూ 2400 తీర్థాలలోని పవిత్ర జలాలు, మట్టితో కూడిన దివ్య కలశం కామారెడ్డి చేరుకుందన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సమేతంగా ఆలయానికి భక్తులు విచ్చేసి కలశ దర్శనం చేసికొని శ్రీ గాయత్రీ మాత కృప పొందారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యుగ ఋషి పండిత శ్రీరామ శర్మ, ఆచార్య, నందనీయ మాత, భగవద్గీత శర్మ సుష్మ సంరక్షణలో అఖిల విశ్వ గాయత్రి పరివార్ శాంతి కుంజి హరిద్వార్ ఉత్తరఖండ్ లో 2026 లో జరిగే అఖండ జ్యోతి, మాత భగవతి దేవి శర్మ జన్మ శతాబ్ది ఉత్సవాలు భాగంగా హరిద్వార్ శాంతి కుంజ్ ప్రతినిధుల నిర్వహణలో కామారెడ్డి లో ( పాత జ్ఞాన దీప్ కళాశాల ) సమీపంలో ఈనెల 20 న 108 కుండముల గాయత్రి జ్ఞాన మహా యజ్ఞం నిర్వహించడం జరుగుతుంద న్నారు. ఈనెల 19న సాయి బాబా గుడి లక్ష్మీ నగర్ కాలనీ వరకు సాయం త్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు జ్ఞాన జ్యోతి కళాశాల శోభయాత్ర నిర్వహించ నున్నట్లు తెలిపారు. యజ్ఞంలో పాల్గొనేవారు తమ పేర్లను ముందుగా నమోదు చేసుకోవాలన్నారు. భూమిపై స్వర్గమయ వాతావరణం కల్పించేం దుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు వై. బ్రహ్మం, కార్యద ర్శి వి. సురేష్, సహాయ కార్యదర్శి కమ్మరి భాస్కర్, కోశాధికారి కమ్మరి శంకర్, ఉపాధ్యక్షు డు కేశవ సారి సభ్యుడు వంగాల ప్రవీణ్ కుమార్, మార్కంటి శ్రీనివాస్, బెజ్జంకి బ్రహ్మం, కిష్టయ్య, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల అదుపులో బెట్టింగ్ నిర్వాహకుడు

**సూర్య- నవీపేట్:**

ప్రస్తుతం ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకొన్నట్లు తెలిసింది. అటువంటి వారి కార్యకలాపాలను కట్టడి చేసేందుకే విచారిస్తున్నట్లు తెలిసింది

# భూభారతి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలి అధికారులకు ఆదేశం

## - జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

భూ భారతి చట్టం పై జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ మండల కేంద్రం లో అవగాహన సదస్సులు నిర్వహిస్తు న్నామని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులను నేటి నుండి జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, అందులో భాగంగా గురువారం పాల్వంచ, మాచారెడ్డి రైతువేదికల్లో నిర్వహించిన అవగాహన సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి చట్టం 14 ఏప్రిల్ 2025 న ప్రారంభించడం జరిగిందని తెలిపారు. చట్టం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ధరణీ స్తానంలో క్లితాగ భూమ భారతి భూమి హక్కుల చట్టం తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇందులో అన్ని రకాల అప్లికేషన్స్ ఉన్నాయని, హక్కుల రికార్డులలో తప్పుల సవరణ చేసుకో వచ్చని, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడా నికి ముందు భూముల సర్వే, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం జరుగుతుందని, 2014 జూన్ 2 కంటే ముందు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ భూమిని సాదా బైనామ ద్వారా కొనుగోలు చేసి, గడచిన 12 ఏండ్లుగా అనుభవంలో ఉంటూ 12.10.2020 నుండి




10.11.2020 మధ్య కాలంలో క్రమబద్ధీకరణ కోసం రైతులు పెట్టుకున్న దరఖాస్తులపై ఆర్డీఓ లు విచారణ చేసి అర్హత ఉన్న వారి నుండి ప్రస్తుత రిజిస్ట్రేషన్ , స్టాంప్ డ్యూటీ వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని తెలిపారు. అట్టి వాటిని రికార్డు లలో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం ఇస్తారని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్ చేసే ముందు నిర్ణీత కాలంలో విచారణ, పాసు పుస్తకాలలో భూమి పటం, భూముల సమస్యలు పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్త ఉంటుందని తెలిపారు. తహసీల్దార్ చేసిన మ్యుటేషన్లపై లేదా జారీచేసిన పాసుపుస్తకాలపై అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓ కు అప్పీలు చేసుకోవచ్చని, ఆర్డీఓ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే జిల్లా కలెక్టర్ కు అప్పీలు చేసుకోవచ్చని, కలెక్టర్ ఇచ్చిన తీర్పు పై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ కు అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. భూదార్ కార్డుల జారీ, రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. ఇట్టి చట్టంలో ఏమైనా అభ్యంతరాలు, అనుమానాలు ఇంతే నివృత్త చేసుకోవచ్చని తెలిపారు. కామారెడ్డి ఆర్డీఓ వీణ మాట్లాడుతూ, మార్పులు, చేర్పులకు తహసీల్దార్ నుండి ఆర్డీఓ లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సాదా మైనామాలు, వారసత్వంగా వచ్చిన భూములపై 30 రోజుల్లోగా విచారణ చేయడం జరుగుతు ందని, ఒకవేళ అట్టి గడువులోగా విచారణచేయ ని పక్షంలో రిజిస్ట్రేషన్ అయినట్లుగా భావిం చవచ్చని తెలిపారు. ప్రజలు ఈ చట్టం పై అవ గాహన కల్పించుకొని వారికి ఉన్న సమస్యల కు దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు. ఆయా తహసీల్దార్లు మాట్లాడుతూ, ప్రతీ దరఖాస్తుదారు డు తమ దరఖాస్తుతో పాటు ఒరిజినల్ పట్టా పాసుపుస్తకం జతచేయవలసి ఉంటుందని తెలి పారు. ఈ అవగాహన సదస్సులలో మండల ప్రత్యేక అధికారులు శ్రీపతి, సురేష్, తహసీల్దార్లు హిమబిందు, శ్వేత, ఎంపీడీఓ లు శ్రీనివాస్, గోపి బాబు, ఇతర మండల స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

---

### కల్తీ కల్లు మరియు కల్తీ కల్లుని తీసుకొనే వినియోగదారుల

# ఆరోగ్యంపై దాని ప్రభావం గురించి అవగాహన కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఇటీవల కామారెడ్డి జిల్లాలో జరిగిన సంఘటనలకు సంబంధించి, కల్తీ కల్లు మరియు కల్తీ కల్లు ని తీసుకునే వ్యక్తుల జీవితంపై దాని హానికరమైన ప్రభావాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఇటీవల 07-04-2025 మరియు 08-04-2025 తేదీలలో బిర్కూర్ మరియు నాశ్రుల్లల్లాబాద్ మండలంలోని దుర్కి, దామరాంచ, అంకోల్, రాంపూర్ మరియు సంగ్యం గ్రామాలలో మరియు కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలంలోని గౌరారం గ్రామంలో సంఘటనలు జరిగాయి, కల్తీ కల్లును సేవించడం వలన, పైన పేర్కొన్న ప్రాంతంలోని [83] కంటే ఎక్కువ మంది బాధితులు బాన్స్వాడ, కామారెడ్డి మరియు నిజామాబాద్ ఆసుపత్రులలో చేరారని తెలిపారు.ఈ విషయంలో నేరస్థులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడ్డాయి. క్రిమినల్ కేసులు నమోదు చేయడమే కాదు ఈ సమస్యకు పరిష్కారం కొరకు ఈ రకమైన వ్యసనం నుండి బయటపడటానికి ఆ



ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం కూడా ఖచ్చితంగా అవసరమని అభిప్రాయపడ్డారు.అవగాహన కార్యక్రమాలు కల్తీని కల్లుపై చేయడమే కాకుండా, మాదకద్రవ్య వ్యసనం మరియు దాని హానికరమైన ప్రభావాల గురించి కూడా అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు.కార్య ప్రణాళిక క్రింది విధంగా ఉంది:-అవగాహన బృందాలు 19.4.2025 శనివారం రోజున ఉదయం రెండు (2) గ్రామాలు,(ఉదయం 8:00 నుండి 11:30 వరకు) గ్రామాలు మరియు సాయంత్రం రెండు (2) గ్రామాలను సందర్శించాలి, (మధ్యాహ్నం 3:00 నుండి సాయంత్రం 6:00 వరకు).

2) ఈ అవగాహన కార్యక్రమాలలో పౌర సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్స్, లోకల్ పోలీస్ సిబ్బంది, స్వయం సహాయక సంఘాలు/ గ్రామ సమైక్య మరియు మండల సమైక్యలను పాల్గొనేలా అవగాహన బృందాలు ప్రేరేపించాలి.

3) అవగాహన బృందాలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుడు, పోలీసు సబ్ ఇన్స్పెక్టర్, మద్యపాన నిర్మూలన శాఖ, సిబ్బంది మరియు గ్రామ కార్యదర్శి మొదలైన వారిని పాల్గొనేలా చేయాలి...

4) గ్రామంలోని రెండు నుండి మూడు ప్రముఖ ప్రదేశాలలో అవగాహన పోస్టర్లను అతికించాలి.

5) ఆ బృందానికి వీడియో ప్రచారం మరియు ప్రెస్ కవరేజ్ అందించాలని నిర్ధారించుకోవాలి

6). బృందాలు ముక్యంగా సంఘ విద్యార్థులు మరియు స్థానిక సంఘాలతో ర్యాలీలు నిర్వహించాలి.టోల్ ఫ్రీ నం. 1908 కి కాల్ చేసి తెలియజేయాలి. అని ప్రజలకు విన్నవించడం జరిగింది.

---

# విద్యార్థులు చదువులో రాణించాలి

## -సిఆర్పి సత్యం

**సూర్య లింగంపేట్**

ఉన్నత స్థాయిలో ఎదగడానికి చదివే ముఖ్యమని సిఆర్పి సత్యం విద్యార్థులకు సూచించారు. గురువారం లింగంపేట్ మండల ంలోని భవానిపేట, కొండాపూర్, భవానిపేట్ హరిజనవాడ, ప్రాథమిక పాఠశాలలోని 5 వ తరగతి విద్యార్థులకు క్రింది తరగతుల విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి హాజరైన సిఆర్పి సత్యం మాట్లాడారు విద్యార్థులు క్రమశిక్షణతో మెసులు కుంటూ ఉన్నత చదువులో రాణించాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లో విద్యను మధ్యలో ఆపవద్దని సూచించారు.తమకు విద్య నేర్పిన గురువులకు జన్మిం చిన అమ్మ నాన్నకు పేరు తెచ్చే విధంగా ఉన్నత చదువులు చదువు తామని విద్యార్థులు పేర్కొన్నారు. ఆటపాటలతో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మంజుల,గోవర్ధన్ లాల్, హరీష్,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకుందాం - పోచారం

**సూర్య- బాన్సువాడ**

బాన్సువాడ ఎస్ఆర్ ఎన్కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 24వ తేదీన జరగను న్న కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహిం చుకుందామని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కళాశాల ప్రినిపాల్,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులతో ఆయనసమీక్ష సమావేశం నిర్వహించారు. కళాశాలలో విద్యను అభ్యసించిన వేలాది మంది విద్యార్థులు నేడు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. సిల్వర్ జూబ్లీ వేడుకలకు కళాశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు హాజరై విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

---

# రెండవ రోజు విగ్రహ మూర్తులకు పూజ కార్యక్రమాలు

**సూర్య రెంజల్**

మండలంలోని కందకుర్తి లో గల స్కంద ఆలయంలో విగ్రహా ల ప్రతిష్టాపన మహో త్సవ కార్యక్ర మంలో భాగంగా మొదటి రోజు శ్రీ విఘ్నేశ్వర- శ్రీ కుమారస్వామి (స్కంద)- శ్రీ రుక్మిణి పాండురంగ- శ్రీ కేశవా మూర్తి విగ్రహాలకు పేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజ కార్యక్రమాలను చేపట్టారు. గురువారం రెండవ రోజు సందర్భంగా గోపూజ, విగ్నేశ్వర పూజ, నవగ్రహాల మండ పూజ, వాస్తు పూజ, ఆవాహిత మండల హెూమము, విగ్రహ మూర్తులకు పుష్ప, ఫలాలతో దివాసము చేపట్టారు. శుక్రవారం రోజున గోపూజతో మొదలుకొని యంత్ర ప్రతిష్టా పన, శిఖర యంత్ర ప్రతిష్టాపన, బలిదానము, పూర్ణహుతి, హారతి మంత్ర పుష్పములను చేసి ఆలయంలో విగ్రహాల ప్రతిష్టాపనను కార్యక్రమా లను శ్రీశ్రీశ్రీ విరుపాక్ష విద్యారణ్య భారతి స్వామి వారి చేతుల మీదుగా చేపట్టడం జరుగుతుందన్నారు. చివరి రోజు మహా అన్నప్రసాద కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి కార్యక్రమానికి హిందూరీ ధర్మ కర్తలు, ఆర్ఎస్ఎస్ ధర్మకర్తలు,ప్రముఖులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

## - పశు వైద్యాధికారి డాక్టర్ రవి కుమార్

**సూర్య, నాగిరెడ్డిపేట్**

పశువుల పెంపకం దారులు పశువుల్లో వచ్చే గాలికొంటు వ్యాధి నివారణ కోసం తప్పని సరిగా టీకా లను వేయించుకోవాలని మండల పశు వైద్యా ధికారి డాక్టర్ రవి కుమార్ కోరారు. గురువారం మండలంలోని లింగంపల్లి గ్రామంలో 146 ఆవులు, 213 గేదెలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా లను వేసినట్లు ఆయన తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో నోటిలో, కాళ్ల గిట్టల్లో పుండ్లు పడడం, నోటి నుండి చొంగ కారడం, జ్వరం రావడం తదితర లక్షణాలు కనిపిస్తాయని వీటి నివారణకు ముందస్తు జాగ్రత్తగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని, గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి అరుణ్ కుమార్, వెటర్నరీ అసిస్టెంట్ విజయ, ఓఎస్ లు గౌస్, జయరాజ్, గంగారం రైతులు పాల్గొన్నారు.

# పోలీసుల మెరుపు దాడులు

**సూర్య,భీమ్‌గల్**

భీమ్‌గల్ పట్టణంతో పాటు వివిధ గ్రామాలలో ఫైనాన్స్ వ్యాపారులపై గురువారం పోలీసులు మెరుపు దాడులు చేశారు. జిల్లా పోలీస్ కమీషనర్ పి. సాయిచైతన్య ఆదేశాల మేరకు దాడులు జరిపారు. ఇతర మండలానికి చెందిన పోలీసులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. అధిక వడ్డీలకు ( ఇంట్రెస్ట్ ) డబ్బులు ఇచ్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారనే పిర్యాదుల మేరకు దాడులు నిర్వహించడం జరిగింది. పట్టణం లోని ఇద్దరు, బెజ్జోరా గ్రామా నికి చెందిన మరొక వడ్డీ వ్యాపారుల ఇంట్లో సోదాలు నిర్వహించినట్టు సమాచారం. సోదాల్లో వడ్డీ లకు ఇచ్చిన వారి ప్రామిసరి నోట్స్, ఇతర డాక్యుమెంట్ లను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగినట్టు సమాచా రం. పోలీసుల మెరుపు దాడులతో వడ్డీ వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరుగేడుతున్నాయి. కొందరు వడ్డీ వ్యాపారులు దాడుల విషయం తెలుసు కుని ఇండ్లలో దాచి పెట్టుకున్న డాక్యుమెంట్లను రహస్య ప్రదేశానికి తరలించినట్టు సమాచారం.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎంపీడీవో గంగాధర్

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని సుల్తాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిర మ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎంపీడీవో గంగాధర్ గురువారం పరిశీలించారు. మండలంలో పైల ట్ ప్రాజెక్టుగా ఎంపికైన సుల్తాన్ నగర్ గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, బేస్మెంట్ వరకు పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఇందిరమ్మండ్ల డిఈఈ గోపాల్ , హౌసింగ్ ఏఈ హనుమంతు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేసిన పోచారం

**సూర్య -బాన్సువాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ మహిళ లకు ఉచితంగా అందిస్తున్న కుట్టు మిషన్లను రాష్ట్ర వ్యవసాయ సలహా దారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి అందజేశారు.బాన్సువాడ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఉచిత కుట్టు మిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అంది స్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకో వాలన్నారు. పేదప్రజలకు చేయూతనివ్వడానికి ప్రభుత్వం పక్కా ప్రణాళిక తో ముందుకు సాగుతుం దన్నారు. రాజకీయాలకు క తీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికిఅందజేస్తామన్నారు. కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ శ్రీమతి కిరణ్మయి కామారెడ్డి జిల్లా కార్పొరేషన్ ఏడి దయానంద్, పట్టణ ప్రజాప్రతినిధులు,నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.